# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.22-11-2022 మంగళవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ,
విజయవాడ, తేది: 19-11-2022. | విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/154- ది.22-10-2022 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/155- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము "దసరా పండుగ" ను రాష్ట్ర పండుగగా డిక్లేర్ చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము దసరా ఉత్సవమును 10 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై జరుపబడును. అమ్మ వారి దర్శనము కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయుదురు.

విజయవాడ నగర పాలక సంస్థ దసరా ఉత్సవములలో భాగముగా ఘాటుల వద్ద, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, ఒన్ టౌన్ ఏరియాలో మరియు ముఖ్యమైన కూడళ్ళలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టరు గారి ద్వారా నియమించబడి పారిశుద్ధ్య పనులు 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించడం జరుగును. దసరా శరన్నావరాత్రులకు ఒక రోజు ముందుగా మరియు దసరా పండుగ తరువాత 2 రోజులు మొత్తము 13 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

దసరా ఉత్సవములు ది.26-09-2022 నుండి 05-10-2022 వరకు 10 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై విశేషముగా నిర్వహించబడును. సదరు మొత్తము పదమూడు రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు 3 షిఫ్టులలో నిర్వహించుటకు గాను అదనముగా **500** మంది కాంట్రాక్టు వర్కర్లు అవసరమగును. సదరు వర్కరునకు రోజుకు రూ.500/- చొప్పున చెల్లించబడును. 500 మంది వర్కర్లకు అగు వ్యయం రూ.34,12,500/-లు (500 మంది X 13 రోజులు X రూ.500/- చొప్పున) = 32,50,000/-లు మరియు 5% ఇతర ఛార్జీలు రూ.1,62,500/- = మొత్తము కలిపి రూ.34,12,500/-లు. సదరు వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంటు ద్వారా షార్టు టెండర్లు పిలిచి నియమించుకొనుటకు గాను మరియు అందులకు అగు వ్యయం సుమారు రూ.34,12,500/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల పన్నెండు వేల ఐదు వందల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను ముందస్తు

ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది. సదరు అనుమతితో ఈ ప్రొక్యూర్మెంటు టెండర్లు పిలువగా సదరు టెండర్ల నందు శ్రీ.పి.నరసింహా రావు తక్కువ ధరకు టెండరును నమోదు చేసియున్నారు. అనగా, రూ.**500/-** రోజుకు ఒక వర్కరునకు మొత్తము విలువ రూ.3**2**,**5**0,000/-లు. అందుపై సదరు కాంట్రాక్టరునకు ది.**23-09-2022**న **Letter Of Acceptance** ఇవ్వడమైనది. మరియు సదరు కాంట్రాక్టరు కార్పోరేషన్ వారికి రూ.100/- Non Judicial Stamp Paper పై అగ్రిమెంట్ సమర్పించి వర్కర్లను సప్లై చేయడము జరుగుచున్నది. కావున, సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్దీకరించుచూ కాంట్రాక్టరునకు చెల్లింపు చేయుటకు అవసరమైన మొత్తము రూ.32,50,000/-లు మంజూరు చేయుచూ సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు చేయుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. ఎఫ్1-115158/2022)

3/156- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము “దసరా పండుగ” ను రాష్ట్ర పండుగగా డిక్లేర్ చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము దసరా ఉత్సవమును 10 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై జరుపబడును. అమ్మ వారి దర్శనము కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయుదురు.

విజయవాడ నగర పాలక సంస్థ దసరా ఉత్సవములలో భాగముగా ఘాటుల వద్ద, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, వన్ టౌన్ ఏరియాలో మరియు ముఖ్యమైన కూడళ్ళలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టరు గారి ద్వారా నియమించబడి పారిశుద్ధ్య పనులు 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించడం జరుగును. దసరా శరన్నావరాత్రులకు ఒక రోజు ముందుగా మరియు దసరా పండుగ తరువాత 2 రోజులు మొత్తము 13 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

దసరా ఉత్సవములు ది.**26-09-2022** నుండి 05-10-2022 వరకు 10 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై విశేషముగా నిర్వహించబడును. సదరు మొత్తము పదమూడు రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు 3 షిఫ్టులలో నిర్వహించుటకు గాను అదనముగా 500 మంది కాంట్రాక్టు వర్కర్లు అవసరమగును. సదరు వర్కరునకు రోజుకు రూ.**5**00/- చొప్పున చెల్లించబడును. 500 మంది వర్కర్లుకు అగు వ్యయం రూ.34,12,500/-లు (500 మంది X 1**3** రోజులు X రూ.**5**00/- చొప్పున) = 32,50,000/-లు మరియు 5% ఇతర ఛార్జీలు రూ.1,62,500/- = మొత్తము కలిపి రూ.34,12,500/-లు. సదరు వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంటు ద్వారా షార్టు టెండర్లు పిలిచి నియమించుకొనుటకు గాను మరియు అందులకు అగు వ్యయం సుమారు రూ.34,12,500/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల పన్నెండు వేల ఐదు వందల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను ముందస్తు ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది. సదరు అనుమతితో ఈ ప్రొక్యూర్మెంటు

టెండర్లు పిలువగా సదరు టెండర్ల నందు శ్రీమతి వి. చంద్రమ్మ తక్కువ ధరకు టెండరును నమోదు చేసియున్నారు. అనగా, రూ.**500/-** రోజుకు ఒక వర్కరునకు మొత్తము విలువ రూ.32,50,000/-లు. అందుపై సదరు కాంట్రాక్టరునకు ది.**23-09-2022**న **Letter Of Acceptance** ఇవ్వడమైనది. మరియు సదరు కాంట్రాక్టరు కార్పోరేషన్ వారికి రూ.100/- Non Judicial Stamp Paper పై అగ్రిమెంట్ సమర్పించి వర్కర్లను సప్లై చేయడము జరుగుచున్నది. కావున, సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్దీకరించుచూ కాంట్రాక్టరునకు చెల్లింపు చేయుటకు అవసరమైన మొత్తము రూ.32,50,000/-లు మంజూరు చేయుచూ సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు చేయుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. ఎఫ్1-115783/2022)

4/157- శ్రీమతి యం.లక్ష్మీ శకుంతల గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ యం.జగన్ మోహన్ రావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., కోడ్ నెం.**6531** వారు విజయవాడ నగరపాలక సంస్థలో ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:**23-07-2022**న మరణించినారని తన భర్త గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు**,** శ్రీ యం.జగన్ మోహన్ రావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., వారు ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:**23-07-2022**న మరణించినందున **1)** మరణధృవీకరణ పత్రము, **2)** ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ **3)** నోటరీ అఫిడవిట్స్ మొదలగు సర్టిఫికెట్స్ అన్నీ శ్రీమతి యం.లక్ష్మీ శకుంతల గారు వారి అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 **ఫైనాన్స్ (**HR-I Plg & Policy**) డిపార్టుమెంటు, తేది:**19-02-2019 **ప్రకారము సదరు** NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees **ది:**25-11-1993**నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో** ఉండి చనిపోయినచో దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ.నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

**1)** మట్టిఖర్చులు -రూ. **15,000/-**

**2)** ఎక్స్ గ్రేషియా - రూ.**2,00,000/-**

సదరు మరణించిన ఉద్యోగి ది:20-01-1989**న** అపాయింటుమెంటు **అయినట్లుగా** NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది **(**అనగా ది:**25-11-1993**కు పూర్వము**)** కావున సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన శ్రీ యం.జగన్ మోహన్ రావు భార్య అయిన శ్రీమతి యం.లక్ష్మీ శకుంతల గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్థము ఉంచడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.**71,** తేది:**22-06-2019**న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.**15,000/-లు** మరియు ఎక్స్ గ్రేషియా రూ.**2,00,000/-లు** పెరసి మొత్తము రూ.**2,15,000/-లను (**అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే**)** శ్రీమతి యం.లక్ష్మీ శకుంతల, భర్త: (లేటు) యం.జగన్ మోహన్ రావు, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

**(**C5-117006/2022 E.No.19404**)**

5/158- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2022 నుండి ది.31-10-2022వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**ది.22-11-2022 వ తేదీ మంగళవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

6/159- విజయవాడ నగరపాలక సంస్థలోని 5వ వార్డు నందలి Asst.No.1073096249 M/s.విజయ లైన్స్ సర్వీస్ మరియు చారిటబుల్ ట్రస్ట్, డోర్ నెంబర్ 31-11-27, మాచవరం, విజయవాడ గల ఆస్థికి ది.01-10-2002 నుండి GF, 1F మరియు 2F భవనములో పేదవారికి ఉచిత సేవలు అనగా ఉచిత వైద్య పరీక్షలు, శిక్షణా తరగతులు, చెవుడు మరియు మూగ వారికి జీవనోపాధి శిక్షణా తరగతులు మరియు ఇతర ఉచిత శిక్షణలు నిర్వహిస్తున్నందున ఆస్థి పన్ను మినాహాయింపు ఇవ్వవలసినదిగా నగరపాలక సంస్థ అధికారులను కోరియున్నారు.

ఆస్థి పన్ను గతములో రూ.180/- నుండి రూ.9,611/- లకు ది.01/04/2001 నుండి ఆస్థి పెంపుదల చేయుచు తేది.21/02/2002న నోటీసు మరియు ఎండార్స్ మెంట్ ద్వారా తెలియజేసిన ఆస్థి పన్ను పెంపుదలపై సదరు అర్జీదారు గౌరవ కోర్ట్ నందు CMA No.535/2002గా దావా దాఖలు చేసియున్నారు. ఇందుపై గౌరవ కోర్టు వారు ది.30/04/2004 నందు జారీ చేసిన ఆదేశములు అనుసరించి సదరు సంస్థ వారు చేపట్టిన పేదవారి ఉచిత సేవలను U/s 202 HMC Act ను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ జారీ చేయబడిన నోటీసు మరియు ఎండార్స్ మెంట్ ద్వారా పెంపుదల చేసిన పన్నును రద్దుపరస్తూ సాధారణ పన్ను (General Tax) మినహాయింపు ఇవ్వవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు కోర్ట్ వారి ఆదేశములు నెం.535/2002, ది.30/04/2004ను అమలుపరచలేదు.

కావున సదరు అర్జీదారుడు విజయవాడ నగపాలక సంస్థ వారు ఇంటి పన్ను బకాయిలు కట్టవలసినదిగా ది.10/01/2008న జారీ చేసిన ఎండార్స్ మెంట్, ది.29/10/2007లో అర్ధ సం. రూ.9,611/-లు నుండి అర్ధ సం. రూ.23,631/-రూ.లు ఆస్థి పన్ను పెంపుదల మరియు CMA No.535/2002 నందు గౌరవ కోర్ట్ వారు జారీచేసిన ఆదేశములను అమలు చేయనందున సదరు అర్జీదారుడు రెండవసారి గౌరవ కోర్ట్ నందు CMA No.113/2008 నందు దావా దాఖలు చేసియున్నారు. ఇందుపై ది.27/08/2009న గౌరవ కోర్ట్ వారి ఆదేశములను అనుసరించి సదరు సంస్థ పేదవారికి ఉచిత సేవలు అందించుచున్నందున HMC Act Section-202ను అనుసరించి సాధారణ పన్ను (General Tax) మినహాయింపు ఇవ్వవలసినదిగా ది.01/10/2001 నుండి 30/09/2007 CMA No.535/2002 మరియు CMA No.113/2008 నందు జారీ చేసిన గౌరవ కోర్టు వారి ఆదేశముల ప్రకారముగా ది.21/02/2002 మరియు 10/01/2008న జారీ చేసిన ఆస్థి పన్ను పెంపుదల ఎండార్స్ మెంట్ ను రద్దు చేస్తూ ది.01/10/2007 నుండి సాధారణ పన్ను (General Tax) మినహాయింపు ఇవ్వవలసియున్నది.

కావున Hon'ble కోర్టు వారి ఉత్తర్వులననుసరించి CMA No.535/2002ను అనుసరించి ది.01-10-2002 నుండి 30/09/2007 వరకు మరియు CMA No.113/2008ను అనుసరించి ది.01/10/2007 నుండి ఆస్థి పన్నులో సాధారణ పన్ను (General Tax)

మినహాయింపు ఇచ్చుటకు గాను స్థాయి సంఘము వారిని ఆదేశములు కోరుతూ వ్రాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(Rc. A8-120780/2017)

7/160- విజయవాడ నగరపాలక సంస్థలోని రెవెన్యూ పరిధి నందు ప్రజల సౌకర్యార్ధం వారి సమీపములో సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు ప్రైవేటు బిల్డింగ్స్ ను గవర్నమెంట్ వారి G.O.Ms.No.37, Finance (FMU-TT&B) డిపార్ట్మెంట్, తేది.07/03/2016ను అనుసరించి చదరపు అడుగుకు రూ.15/- చొప్పున అద్దె ప్రాతిపదికన భవనములను లీజుకు తీసుకోవడం జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు సదరు G.O.ను అనుసరించి స్థాయి సంఘం వారి తీర్మానం నెం.80, తేది.12/02/2020న ప్రైవేటు బిల్డింగ్స్ నకు 2 నెలలు అద్దె అడ్వాన్సు మరియు చదరపు అడుగుకు రూ.16/- నుండి రూ.19/- చొప్పున, గవర్నమెంట్ వారు నిర్ణయించిన చ.అ .రూ.15/-నకు గాను అదనపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను ఆమోదించడం జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో మొత్తము 100 వార్డు సచివాలయములకు గాను 56 వార్డు సచివాలయములు ప్రభుత్వ భవనముల యందు నిర్వహించుచున్నారు. 44 సచివలయములకు 34 భవనములతో ప్రైవేటు భవన యజమానుల నుండి అద్దె ప్రాతిపదికన తీసుకొని సదరు భవనముల నందు సచివాలయాల విధులు నిర్వహించుచున్నారు. 3 ప్రైవేటు భవనములకు ది.30-6-2022కు 2 సంవత్సరములు పూర్తి అయినది. సదరు భవనములను లీజు పొడిగించుటకు భవనముల యజమానులు వారి యొక్క అంగీకారమును తెలియజేసినారు. కావున 3 ప్రైవేటు వార్డు సచివాలయములు ప్రస్తుత అద్దెపై 5% పెంపుదల చేసిన తదుపరి వివరములు ఈ క్రింది చూపిన పట్టిక నందు తెలియపరచటమైనది.

| వరుస నెం. | సర్కిల్ నెంబర్ | లీజు కాలము పెంచవలసిన సచివాలముల సంఖ్య | నెలకు అద్దె | 5%పెంచిన మొత్తం | అద్దె పెంచిన తరువాత | లీజు ముగిసిన తేది | పెంపుదల కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 1073011 | 8500 | 425 | 8925 | 30-06-2022 | 30-6-2022 to 30-05-2023 |
| 2 | 3 | 1073058 | 11500 | 575 | 12075 | 30-05-2022 | 01-6-2022 to 30-05-2023 |
| 3 | 3 | 1073005 | 20000 | 1000 | 21000 | 30-09-2022 | 01-10-2022 to 30-09-2023 |
| | | Total | 40000 | 2000 | 42000 | | |

పై పట్టిక నందు తెలిపిన పాత అద్దె నెలకు రూ.40,000/-లు.

(రూ.40,000/- X 12 నెలలు = రూ. 48,0000/-) 5% పెంపుదల తర్వాత నెలకు రూ.42,000/-లు (సం.నకు రూ.42,000/- X 12 నెలలు = రూ.5,04,000/-)లకు గాను **సం.నకు రూ.24,000/-లు అదనపు ఖర్చు.**

కావున G.O.Ms.No.37, Dated 07/03/2016 ననుసరించి ప్రతి రెండు సంవత్సరములకు సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు ప్రైవేటు బిల్డింగ్స్ నకు 5% అద్దె పెంపుదల విషయముపై స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc-A11-10880/2020)

8/161- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న పాత 33వ డివిజన్ పాత బావి నాలుగు స్థంబాల సెంటర్ నందు కమ్యూనిటీ హాల్ (G+2) భవనము నిర్మించుటకు రూ.30,00,000.00 అంచనాలతో SFC GRANT 2017-18 నందు ఆమోదము పొందగా e-Procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ K. శ్యామ్ సుందర్ కు రిజిస్టర్ కాంట్రాక్టు వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగినది మరియు అగ్రిమెంట్ అయిన పిదప పనిని చేపట్టి పూర్తి చేయుట జరిగినది.

సదరు వర్క్ నకు గాను మొదటి పార్ట్ బిల్లు రూ.10,82,396.00 SFC grant నుండి ఇచ్చియున్నారు. తదుపరి ఫైనల్ బిల్లు రూ.4,20,991.00 అధికారులు ఆమోదము పొంది ఎకౌంటు సెక్షన్ వారికి పంపగా CFMS లో SFC GRANT 2017-18 హెడ్ అఫ్ ఎకౌంటు బడ్జెట్ లేనందున బిల్లు ఆఫ్ లోడింగ్ తీసుకోవడం లేదు అని ఎకౌంటు సెక్షన్ వారు నోట్ పేజి నెం.60 నందు తెలిపినారు.

కావున సదరు ఫైనల్ బిల్లు మొత్తము రూ.4,20,991.00 SFC 2017-18 గ్రాంట్ లేనందున విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి. నెం.E6.141963/2017)

9/162- మెమో నెం.1527482/UBS/2022 తేది: 29-07-2022 స్పెషల్ చీఫ్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (UBS) డిపార్టుమెంటు వారి లేఖను చదవడమైనది.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (UBS) డిపార్టుమెంటు వారి మెమో నందు "ఆజాదీ కి అమృత్ మహోత్సవ్" కార్యక్రమం లో భాగంగా జాతీయ జెండాలను తయారు చేయించి ప్రజలకు పంపిణి చేయవలసియున్నదని, సదరు కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలను తయారు చేసి పంపిణి చేయుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 2,80,997 నెంబర్లు జెండాలు అవసరమై ఉన్నవని సదరు జెండాలు సరఫరా చేయుటకు గాను రూ.46.36 లక్షలు అవసరము అగునని, కావున ఆ మొత్తమును మిషన్ డైరెక్టర్ మెప్మా, గుంటూరు వారికి ముందస్తుగా చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. తదుపరి సదరు మిషన్ డైరెక్టర్ మెప్మా, గుంటూరు వారు విజయవాడ నగరపాలక సంస్థకు ఆ మొత్తమును తిరిగి చెల్లించెదరు అని తెలిపియున్నారు.

అందుపై సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ముందస్తు అనుమతితో మిషన్ డైరెక్టర్ మెప్మా, గుంటూరు వారికి రూ.46.36 లక్షలు చెల్లించడమైనది. కావున సదరు ఆఫీసు వారు తీసుకొన్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U1 – 113690/2022)

10/163- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సులో మొదటి అంతస్థు నందు నూతనముగా నిర్మించబడిన షాపులలో మిగిలిన 48 షాపులకు టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు S1 టైపు 144 చదరపు అడుగులు, S2 టైపు 212 చదరపు అడుగులు మరియు S3 టైపు 236 చదరపు అడుగుల విస్తీర్ణములు మరియు యితర వివరములతో ది.17-10-2022న టెండరు నోటీసును జారీ చేసి, ది.18-10-2022న ఈనాడు దినపత్రిక సిటీ ఎడిషన్ లో టెండరు నోటీసును ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము టెండరు కమిటీ వారి సమక్షములో ది.05-11-2022న నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షన్ నందు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సు, మొదటి అంతస్థు నందలి 7 షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొన్న టెండరుదారుల వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలియజేయటమైనది.

| వ. నెం. | షాపు నెం., టైపు & విస్తీర్ణము చ.అ.లలో | టెండరుదారుని పేరు | చెల్లించిన EMD రూ. | డిమాండ్ డ్రాఫ్టు నెం., తేది & బ్యాంకు పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | FF71 (S3) 236 | దేవేళ్ళ భాస్కర్ గణేష్ | 1,44,930/- | 357345, 03-11-22, KMB | 5,79,720/- | 6,05,000/- | 6,15,000/- | 22,951/- |
| 2 | | దుబ్బుల మణి కంఠ కుమార్ | 1,44,930/- | 5840002, 03-11-22, IOB | | 5,95,000/- | 6,00,000/- | 22,951/- |
| 3 | | యన్.యల్.వి. శ్రీనివాస్ | 1,44,930/- | 598748, 03-11-22, SBI | | 6,03,000/- | 6,10,000/- | 22,951/- |
| 4 | FF73 (S3) 236 | గోగినేని శ్రీనివాస చక్రవర్తి | 1,44,930/- | 774037, 05-11-22, KMB | 5,79,720/- | 6,15,000/- | 6,15,000/- | 22,951/- |
| 5 | | ఆకునూరు వెంకట రమణ | 1,44,930/- | 774038, 05-11-22, KMB | | 6,00,000/- | 6,10,000/- | 22,951/- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | FF96 (S1) 144 | గుగులోత్ లాల్ సింగ్ | 88,435/- | 424165, 04-11-22, SBI | 3,53,727/- | 3,70,009/- | 3,75,000/- | 14,004/- |
| 7 | | గుగులోత్ రోచన | 88,435/- | 414164, 04-11-22, SBI | | 3,69,999/- | 3,60,000/- | 14,004/- |
| 8 | FF1+ FF54 (S3) 472 | యం.ఓబుల్ రెడ్డి | 2,89,860/- | 645075, 05-11-22, IB | 11,59,440/- | 12,00,000/- | 12,50,000/- | 45,902/- |
| 9 | FF81+ FF 100 (S1+S 2) 356 | తూముల హరికృష్ణ | 2,18,623/- | 188719, 04-11-22, BOB | 8,74,492/- | 12,74,492/- | 24,00,000/- | 34,621/- |
| 10 | | పోట్రు శశాంక్ | 2,18,623/- | 001330, 04-11-22, HDFC | | 18,99,999/- | 12,00,000/- | 34,621/- |
| 11 | | ఇరుకులపాటి మురళి వెంకట కృష్ణ | 2,18,623/- | 000016, 05-11-22, HDFC | | 9,50,000/- | 21,05,000/- | 34,621/- |
| 12 | | మహమ్మద్ ఇబ్రహీం | 2,18,623/- | 628152, 03-11-22, SBI | | 21,00,786/- | 23,65,000/- | 34,621/- |
| 13 | FF86 + FF95 (S1+S 2) 356 | గుగులోత్ లాల్ సింగ్ | 2,18,625/- | 424166, 04-11-22, SBI | 8,74,492/- | 15,00,009/- | 21,65,000/- | 34,621/- |
| 14 | | మహమ్మద్ ఇబ్రహీం | 2,18,623/- | 628153, 03-11-22, SBI | | 8,74,492/- | 21,60,000/- | 34,621/- |
| 15 | | వట్టి సాయి లోకేష్ రెడ్డి | 2,18,623/- | 402375, 04-11-22, KVB | | 15,01,116/- | 21,00,000/- | 34,621/- |
| 16 | FF87 + FF 94 (S1+S 2) 356 | మహమ్మద్ ఇబ్రహీం | 2,18,623/- | 628154, 03-11-22, SBI | 8,74,492/- | 8,74,492/- | 11,50,000/- | 34,621/- |
| 17 | | యం.ఓబుల్ రెడ్డి | 2,18,623/- | 645073, 05-11-22, IB | | 9,00,000/- | 11,33,333/- | 34,621/- |
| 18 | | కాకుమాను వి.యస్.దుర్గ గణేష్ | 2,18,623/- | 645074, 05-11-22, IB | | 8,82,992/- | 9,55,000/- | 34,621/- |
| 19 | | సలీం ఖాన్ | 2,18,623/- | 223590, 04-11-22, SBI | | 8,74,492/- | -- | 34,621/- |

పై పట్టికలో వివరించబడిన గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేయబడిన వివరములను Column No.8లో పేర్కొనబడినది.

పైన తెలియజేయబడిన Column No.2లో చూపబడిన షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు (Column No.8లో చూపబడిన) మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 3 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.9లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు

విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N3-135579/2016 – E.No.22237)

11/164- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 24వ డివిజన్ నందు, IGMC స్టేడియంలో గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు ప్రతి సంవత్సరము రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే మరియు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవమునకు ముఖ్య అతిధిగా విచ్చేయుచున్నారు. కావున పుట్ బాల్ గ్రౌండ్ నందు వి.ఐ.పి. మరియు వి.వి.ఐ.పి లకు పార్కింగ్ ఏరియాగా కేటాయించుచున్నారు. ఈ ప్రోగ్రాములు జరుగు కాలము వర్షాకాలము అగుటవలన వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బంది కలుగుచున్నది.

సదరు పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.24.49 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing RCC Drain to IGMC stadium from gate No-2 to Out fall drain via Outside of Foot Ball Court and Hand Ball Court in 24th Division. | 24.49 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు మరియు పరిపాలన మంజూరు తదుపరి టెండరు పిలుచుటకు స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-120739/2022)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 22-11-2022**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.22-11-2022 మంగళవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది. 22-11-2022న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/154 | ధృవపరచడమైనది. |
| 2/155 | వాయిదా వేయడమైనది. |
| 3/156 | వాయిదా వేయడమైనది. |
| 4/157 | ఆమోదించడమైనది. |
| 5/158 | రికార్డు చేయడమైనది. |
| అదనపు అంశములు | |
| 6/159 | సాధారణ పన్నును మినహాయింపు ఇచ్చుటకు ఆమోదించడమైనది. |
| 7/160 | 5% అద్దె పెంపు చేయుటకు ఆమోదించడమైనది. |
| 8/161 | ఆమోదించడమైనది. |
| 9/162 | క్రమబద్దీకరించటమైనది. |
| 10/163 | వాయిదా వేయడమైనది. |
| 11/164 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా నెం 5/158వ అంశమునకు అనుబంధము:- (1)

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-10-2022 నుండి 31-10-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 01-10-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 40,09,48,826 | 11,96,39,226 | 52,05,88,052 | 16,33,38,604 | 35,72,49,448 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,82,13,130 | 0 | 4,82,13,130 | 24,06,000 | 4,58,07,130 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 29,73,83,335 | 7,02,06,190 | 36,75,89,525 | 9,06,13,708 | 27,69,75,817 |
| 3 | అమృత్ పథకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 32,70,68,382 | 0 | 32,70,68,382 | 0 | 32,70,68,382 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 155,67,75,726 | 0 | 155,67,75,726 | 0 | 155,67,75,726 |
| 6 | **ఇతర ఫండ్స్** | 0 | 0 | 0 | 0 | 0 |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,39,795 | 0 | 4,39,795 | 0 | 4,39,795 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,42,331 | 0 | 4,42,331 | 0 | 4,42,331 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 31,77,451 | 0 | 31,77,451 | 0 | 31,77,451 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,59,020 | 0 | 2,59,020 | 0 | 2,59,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,06,77,897 | 0 | 1,06,77,897 | 0 | 1,06,77,897 |
| 6 | రే (RAY) | 1,13,15,202 | 0 | 1,13,15,202 | 0 | 1,13,15,202 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 17,624 | 0 | 17,624 | 0 | 17,624 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,31,333 | 0 | 2,31,333 | 0 | 2,31,333 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-10-2022 నుండి 31-10-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. సెం. | వివరములు | 01-10-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఏ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 36,60,407 | 0 | 36,60,407 | 0 | 36,60,407 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 58,32,667 | 0 | 58,32,667 | 0 | 58,32,667 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 39,46,000 | 0 | 39,46,000 | 0 | 39,46,000 |

| 1-10-2022 నుండి 31-10-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 8,11,19,816 |
| 2 | ఇతర పన్నులు | 4,39,98,683 |
| 3 | వృత్తి పన్ను | 1,69,15,264 |
| 4 | డి.పి. యం.ఎస్ | 2,41,10,234 |
| 5 | ఇతరములు (Transfer Duty etc.,) | 2,37,01,419 |
| | **మొత్తం** | **18,98,45,416** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 9,84,69,681 |
| 2 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు (వెహికల్ స్పేర్ పార్ట్స్ & మరమ్మత్తులు) | 30,01,402 |
| 3 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 27,46,305 |
| 4 | జీత భత్యములు | 1,06,70,671 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 15,61,616 |
| 6 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 5,81,283 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 35,25,373 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 3,00,856 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,52,470 |
| 10 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 42,11,169 |
| 11 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,78,094 |
| 12 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 89,18,777 |
| 13 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 83,920 |
| 14 | పి.అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 5,86,595 |
| 15 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,41,995 |
| 16 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 5,540 |
| 17 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,21,586 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 1,29,920 |
| 19 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ "సీ" బిల్లులు | 2,02,546 |
| 20 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 35,248 |
| 21 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 1,98,793 |
| 22 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 23 | క్వాలిటీ కంట్రోల్ ఛార్జీలు | 34,57,788 |
| 24 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,71,20,643 |
| 25 | పెట్రోల్ కొనుగోలు | 21,72,413 |
| 26 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 5,26,227 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,17,708 |
| 28 | టెలిఫోన్ బిల్లులు | 6,73,885 |
| 29 | గౌరవ వేతనము | 4,37,100 |
| | **మొత్తం** | **16,33,38,604** |

4

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్

నెం.84480010201020010 01VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో October, 2022

నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ ) |
|---|---|---|
| 1 | ఏ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,06,13,708 |
| | **మొత్తము** | **9,06,13,708** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,

ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,

విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ, 19/11/22

విజయవాడ నగరపాలక సంస్థ.

19/11/22 M3

Wd supdt 19/11/22